శంభో మహాదేవ

ఆదాయం : 14

వ్యయం: 11

# రాశిఫలాలు

గౌరవం: 07

అ గౌరవం: 07

## శ్రీ నందననామ సంవత్సర 2012 - 2013 సంవత్సర రాశి ఫలాలు

**మిథునరాశి -** ఈ రాశి వారికి ఈ సంవత్సరము చాలా బాగుంది. ఆర్థిక స్థిరచరాస్తులకు సంబంధించిన వ్యవహారాలు బాగున్నాయి. దీర్ఘకాలికంగా మొండికిపడిన పనులు ఈ సంవత్సరము పూర్తి అవుతాయి. ఆరోగ్యపరంగా ముందు జాగ్రత్తలు తీసుకుంటారు. ఇందువలన ప్రయోజనం ఉంటుంది. ముఖ్యమైన వ్యక్తులతో మీకున్న సంబంధ బాంధవ్యాలను సరిదిద్దుకోవడానికి ప్రయత్నిస్తారు. స్త్రీల వల్ల మేలు జరుగుతుంది. సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మీశక్తి సామర్థ్యాలను నిరూపించుకొని మంచి ఉద్యోగము సాధిస్తారు. గురుడు ఏకాదశ, వ్యయస్థానముల సంచారం, శని పంచమ, చతుర్ధ స్థానం సంచారం, రాహువు షష్ఠమ, పంచమ స్థాన సంచారం, కేతువు లాభస్థాన వ్యయ స్థాన సంచారం, సూర్యచంద్రగ్రహణాలు, గురు, శుక్ర మౌఢ్యములు ప్రధాన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మీ ఆలోచనా విధానం ఎవరి ఊహలకు అందనట్లు ఉంటుంది. సహోదర, సహోదరీ వర్గాన్ని ఆదుకుంటారు. ప్రభుత్వపరంగా రావల్సిన ప్రయోజనాలను నానాకష్టాలు పడిసాధించుకుంటారు. సానుకూల పరచుకుంటారు. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో మీ బరువు బాధ్యతలు మరింత పెరుగుతాయి. సోమరితనానికి స్వస్తి చెప్పి క్రమశిక్షణాయుతమైన బాటలో నడిస్తే మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయి. శుభకార్యాల విషయంలో మీ అంచనాలు నిజమవుతాయి. శుభకార్యాలు నిర్విఘ్నంగా జరుగుతాయి. పిల్లల వల్ల చిన్నచిన్న చికాకులు, సమస్యలు ఏర్పడిన అవి పెద్దగా లెక్కించదగినవి కావు. మనోహరమైన మీ మాటల విన్యాసంతో ఎదుటివాళ్ళను ఆకట్టుకుంటారు. వ్యాపార అభివృద్ధి చేస్తారు. కుటుంబంలో ఐకమత్యత సాధించడానికి మీరు చేసే ప్రయత్నాలు విఫలం అవుతాయి. కొంతమంది వ్యక్తులలో మార్పు రాదని చాలా ఆలస్యంగా గ్రహిస్తారు. మీకళ్లముందు జరుగుతున్న అన్యాయాలను మీరు నిరోధించలేకపోతారు. కొంతమంది నోటికి భయపడి అన్యాయాన్ని ఆమోదిస్తారు. ధనం ఒక్కటే శాశ్వతం అనిభావించిన వ్యక్తులకు మీ ధర్మసూత్రాలు నచ్చవు. నూతన వాహన యోగం, గృహయోగం కలిసి వస్తాయి. కోల్పోయినటువంటి వాటిని తిరిగి పొందగలుగుతారు. ప్రజలలో మీ ప్రతిభను మరోసారి ఋజువు చేసుకుంటారు. సమాజము అనే చక్కని పదము అన్యోన్యతకు, అప్యాయతలకు పెట్టింది పేరుగా ఈదేశంలో వర్ధిల్లింది. సమాజంలోని వ్యక్తుల పరస్పర సహాయసహకారాల వల్ల ఎంతోమంది విద్యావంతుల య్యారు. ఉద్యోగస్తులయ్యారు. ఒకరిబాధను అందరు పంచుకునే వారు ఓదార్పు అందరికి కొండంత అండగానిలిచేవి ఇటువంటి ఆరోగ్యకరమైన సమాజం నశించిపోయి మనుషుల మధ్య ద్వేషాలు పెరిగిపోయి అకారణమైన ఈర్ష్యాద్వేషాలు ప్రధానంగా నిలిచాయి. ప్రక్కింటిలో చనిపోతే పలకరించలేని స్థితి ఏర్పడింది. ధనం ఒక్కటే ప్రధానమైన ఆకర్షణగా నిలిచింది. చివరకు పనులు చేసుకోవడానికి బంధువులకు కూడా లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి సమాజంలో మేము ఏవిధంగా నెగ్గుకు రాగలుగుతాము అనే ఆందోళన మీకు కలుగుతుంది. భగవంతుని దయవల్ల, గ్రహాల అనుగ్రహం వల్ల కుళ్ళు రాజకీయాలను అధిగమిస్తారు. మీ స్థానాన్ని కాపాడుకుంటారు. సామాజిక

Copyright © 2012 mulugu.com All Rights Reserved

పోకడలు మీపై ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ, ప్రభావం చూపుతాయి. సమ్మెలు, బంద్‌లు ఉద్యమాలు వీటి వల్ల కొన్ని సందర్భాలలో లాభపడతారు. కొన్ని సందర్భాలలో నష్టపోతారు. కార్యాలయాలలో మీకు స్వేచ్ఛ, స్వతంత్ర్యాలు లభిస్తాయి. ఉన్నతాధికారులు మీకు స్వేచ్ఛను ఇస్తారు. దీని వల్ల దీర్ఘకాలికంగా అన్యాయానికి గురి అవుతన్న వారికి న్యాయం జరుగుతుంది. అదే విధంగా మీ ఉత్తర్వులు వివాదాస్పదం అవుతాయి. కొందరు కోర్టుకు ఎక్కుతారు. ఇందులో మీకు ఎలాంటి స్వార్ధ ప్రయోజనాలు లేవు గనుక నిచ్చింతగా ఉంటారు. సివిల్ పరీక్షలలో ఉత్తీర్ణులవుతారు. కొంతమందికి పోలీస్ అధికారి అయ్యే అవకాశం లభిస్తుంది. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యా సంస్థలు పురోగమనంలో ఉంటాయి. అయితే గతంలో వచ్చినంత లాభాలు రాకపోవచ్చు. ఆధ్యాత్మికరంగంలో ఉన్న వారికి మంచిపేరు ప్రఖ్యాతలు ధనం లభిస్తాయి. మీ పాండిత్యానికి, కృషికి అన్ని విధాలుగా తగిన గుర్తింపు లభిస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో కొన్ని మంచి పనుల నిర్వహణకు భవిష్యత్తు అభివృద్ధికి విశేషంగా ధనాన్ని ఖర్చు చేస్తారు. పండ్ల తోటలు, పూల మొక్కలు అలంకార సామాగ్రి సుగంధ ద్రవ్యాలు, డెకరేషన్ గృహనిర్మాణం మొదలగు రంగాల్లో ఉన్నవారికి విశేషమైన కలుసుబాటు వస్తుంది. కొన్ని వ్యాపారాలకు సంబంధించి, కొన్ని విషయాలకు సంబంధించి మీరు తీసుకునే నిర్ణయాలు ఆలస్యం కావడం వల్ల అనుకున్న ప్రయోజనాలు సాధించలేరు. సరియైన సమయంలో సరైన నిర్ణయాలు వెనువెంటనే తీసుకోవాలని నిర్ణయించుకుంటారు. పెట్టుబడులు పెట్టడానికి భయపడ కూడదని నిర్ణయించుకుంటారు. బంగారం, వెండి వంటి విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఇంట్లో వాళ్ళని సంతృప్తి చేస్తారు. గతించిపోయిన వ్యక్తుల జ్ఞాపకాలు విశేషంగా బాధిస్తాయి. బాధను పంచుకోవడానికి వ్యక్తులు కరువవుతారు. మీ భావాలు బయటపడకుండానే ప్రవర్తిస్తారు. కుటుంబం పట్ల మీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారు. అన్ని విషయాలలోనూ మీరే మగధీరుని వలె ప్రవర్తిస్తారు. నూతన వ్యక్తులను కలుసుకొని చేసే వ్యాపార వ్యవహారాలు లాభిస్తాయి. ఆర్థిక ప్రయోజనాలు క్రమంగా వృద్ధి చెందుతాయి. మీ గుడ్‌విల్‌ను కాపాడుకోవడానికి మీరు నిరంతరం శ్రమించవలసి వస్తుంది. నిర్మాణ సంబంధమైన విషయాలలో లోపాలు కనిపెడతారు. అధిక మొత్తంలో ధనం ఖర్చు అయిన మీ భాగస్వాములు ఎందుకు లెక్కలు చూపడం లేదో మీకు అర్థమవుతుంది. మీ వ్యక్తిగత విషయాలను ఆసరాగా తీసుకొని మీకు అన్ని విధాలా నష్టం తెస్తున్నారని గ్రహిస్తారు. భాగస్వాములతో విడిపోవాలని నిర్ణయించుకుంటారు. ఇందువల్ల కుటుంబంలో విభేదాలు కూడా వస్తాయి. మీ నిర్ణయాలు ముక్కుసూటితనం, తెలివితేటలు, కార్యాలయం, వ్యాపారం వరకే పరిమితంగా పని చేస్తాయి. లౌకిక విషాయలలో, కుటుంబ విషయాలలో మీ పద్ధతులు పని చేయవు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మీ వర్గం చేసే పనులను మీరే అడ్డుకుంటారు. సమన్వయంతో వ్యవహరించాలని నిర్ణయించుకుంటారు. రాజకీయంగా దూకుడు నిర్ణయాలు తీసుకోకుండా ఆచితూచి వ్యవహరిస్తారు. ప్రభుత్వ సంబంధమైన, గౌరవప్రదమైన అవార్డులు లభిస్తాయి. మీ ఎదుగుదల అభివృద్ధి కొందరికి కంటకంగా మారుతుంది. అసూయాగ్రస్తులైన వారితో మీ సన్నిహితులు చేరిపోవడం మీకు ఆశ్చర్యం కలిగిస్తుంది.

చీకటిని చీల్చి రవి కిరణం ప్రకాశించినట్లుగా ఎంతో శ్రమించగా వచ్చిన ఫలితాలు ఆనంద డోలికల్లో మిమ్మల్ని మైమరపిస్తాయని భావిస్తారు. మాయో!మర్మమో గాని కొందరి జీవితం వడ్డించిన విస్తరి కష్టపడకుండానే ఫలితాలు చేతికి వస్తాయి. కాదు కాదు వారు ఇతరుల కష్టాన్ని వాటి తాలూకు ఫలితాలను నక్క తెలివితో తమకి అనుకూలంగా మలచుకుంటారు. ఆశించిన ఫలితాలు మీ చేతికి అందుతున్న వేళ ఇటువంటి వారే మీ ప్రయోజనాలకు అడ్డుపడతారు జాగ్రత్త వహించండి. చిన్నచిన్న

MULUGU.COM

Copyright © 2012 mulugu.com All Rights Reserved

వ్యాపారాలు చేసుకునే వారికి చాలా అనుకూలంగా ఉంది. ఉద్యోగపరంగా నూతన అవకాశాలు కలిసి వచ్చినప్పటికి ఆర్థికపరమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం చేయటమా! మానడమా అనే సంకటంలో పడతారు. కేవలం మాటలు చెప్పి పబ్బం గడుపుకునే వ్యక్తుల వల్ల మీకు ఉపయోగం లేదని గ్రహిస్తారు. నిర్మాణ సంబంధమైన విషయాలు బాగుంటాయి. మధ్యవర్తి పంచాయితీలు, సివిల్, క్రిమినల్ కోర్టులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా మారతాయి. కొండంత అండగా ఉంటారని భావించిన వ్యక్తులు అడ్రస్ లేకుండా పోతారు. కీడు చేస్తారని భావించిన వ్యక్తుల వల్ల మీకు మేలు జరుగుతుంది. న్యాయరంగంలోని వారికి వైద్యరంగంలోని వారికి ఆయుర్వేదం మరియుహెర్బల్ వ్యాపారులకు, ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు ఆహార సంబంధమైన వ్యాపారులకు ఈ సంవత్సరం శ్రమకు తగిన ఫలితాలు లభిస్తాయి. రహస్యంగా కొన్ని స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. గుర్తింపు లభించలేదని మీరు బాధపడినటువంటి బాధకు ఉపశమనం లభిస్తుంది. కంటికి సంబంధించిన సైట్ పెరిగే అవకాశం ఉంది. కార్యాలయాలకు సంబంధించిన కొన్ని విషయాలు అబద్ధాల కల్పనతోటి మీడియా ద్వారా వెల్లడవుతాయి. ఇది పాత శత్రువులు చేసిన పనియేనని గ్రహిస్తారు. కార్యాలయ ప్రతిష్టకు ఎలాంటి భంగం కలుగకుండా మీరు నిలవరించగలుగుతారు. ఆర్థికంగా పురోభివృద్ధి సాధించడానికి మీరు చేసే కార్యక్రమాలకు ఒక ఉన్నత వ్యక్తి సహాయం లభిస్తుంది. గతంలో మీ వల్ల ప్రయోజనం పొంది రాజకీయంగా ఉన్నత స్థానాలు పొందిన వ్యక్తులు తిరిగి మీ సహాయ సహకారాలు అర్థిస్తారు. ఇటువంటి రాజకీయ నక్కలను ప్రోత్సహించకూడదని కఠినంగా నిర్ణయం తీసుకుంటారు. మీ విలువ మీ గుడ్‌విల్ చాలా మందికి తెలిసి వస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో బంధువులలో బంధుత్వాన్ని కలుపుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రభుత్వ సంబంధమైన పైరవీలు అనుకూలిస్తాయి. ఊహించనటువంటి మంచి పరిణామాలు వృత్తి, ఉద్యోగాలలో చోటు చేసుకుంటాయి. కొంత ధనాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో దాస్తారు. ఈ ధనం మీరు అనుకున్న వ్యక్తులకు ఉపయోగపడాలని ఆశించి ఆవిధంగా చేస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. బలవంతులైన ప్రత్యర్థుల బలహీనతలకు సంబంధించిన అధారాలు మీకు సాక్ష్యాలతో సహా దొరుకుతాయి. వాటిని మీరు సమయానుకూలంగా సద్వినియోగం చేసుకుంటారు. కాలం సజావుగా సాగుతున్నప్పటికీ వర్గవైషమ్యాలు మధ్యవర్తిత్వములు, రాయబారాలు విసుకు కలిగిస్తాయి. వాటిని వదిలించుకోలేని పరిస్థితి వాటిని పూర్తిగా వదులుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. కోపాన్ని అదుపులో ఉంచుకోవడం వల్ల లాభపడతారు. ఆంతరంగికులని మీరు నమ్మికొంతమంది గురించి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అవుతాయి. పునఃవివాహాల విషయంలో ఇతరులకు మీరు చేసే సహాయం ఫలిస్తుంది. మనః సంతోషం కలుగుతుంది. కుటుంబంలో అశాంతికి కారణమైన వ్యక్తులను గుర్తించి కూడా మీరు ఏమి చేయలేరు. మీకు లేని ఉద్దేశ్యాలను మీకు ఆపాదించి రక్తసంబంధీకులకు, సన్నిహితులకు అందరికీ దూరం చేయాలని మీ శత్రు కూటమి విశేష ప్రయత్నాలు చేస్తుంది. అయితే ఓ పెద్దమనిషి సహాయం వల్ల ఆయన అండగా నిలిచి ఈ దుష్పరిణామాలు సంభవించకుండా నిలువరించగలుగుతారు. సంవత్సర ద్వితీయార్థం వచ్చేటప్పటికి ఆర్థికంగా, ఆస్తుల పరంగా వృత్తి ఉద్యోగాల పరంగా శక్తి సామర్థ్యాల పరంగా బలోపేతం అవుతారు. శత్రువర్గం ఇబ్బంది పెట్టలేనంత స్థాయిలో ఉంటారు. రాళ్ళు, రత్నాలు వంటి విలువైన ఆధ్యాత్మిక సామాగ్రి కొని మోసపోతారు. మొత్తం మీద ఈ సంవత్సరం మిథునరాశి వారికి బాగుంది. ప్రతిరోజు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. శక్తికంకణం చేతికి ధరించండి. సర్వకాల సర్వ్యవస్థల యందు కులదైవం కాపాడుతున్నాడన్న

Copyright © 2012 mulugu.com All Rights Reserved

నమ్మకం మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది.

**మిథునరాశి స్త్రీలకు ప్రత్యేకం -** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. మీ పేరు మీద చేసే వ్యాపారాలు లాభసాటిగా నడుస్తాయి. మొండికిపడిన సంతానాన్ని ఓ దారిలో పెట్టగలుగుతారు. పొదుపు చేసిన ధనం అక్కరకు వస్తుంది. స్వగృహయోగం కలుగుతుంది. విలువైన ఆభరణాలను, వస్తువులన కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ధనప్రాప్తి సంభవం. అవివాహితులైన వారికి వివాహ కాలం. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి ప్రయత్నాలు ఫలిస్తాయి. శారీరక వ్యాయామం, యోగా మొదలైనవి చేస్తారు. ఉన్నంతలో చక్కగా కనబడటానికి ప్రయత్నిస్తారు. అలంకార సామాగ్రి అమ్మేవారికి, చిన్నచిన్న వ్యాపారాలు చేసే వారికి, బ్యూటీపార్లర్స్ నడిపేవారికి కుటుంబ సంబంధమైన వ్యవహారాలు మధ్యమధ్యలో చికాకు పెడతాయి. జీవిత భాగస్వామితో విభేదాలు వస్తాయి. కొంతమంది చట్టపరంగా విడిపోయే పరిస్థితి గోచరిస్తుంది. పుట్టింటి యోగక్షేమాలు ఎలా ఉన్నాయో! విచారించడం పెద్ద నేరంగా పరిగణించబడుతుంది. మీరు ఫోన్‌లలో సెల్‌ఫోన్స్‌లో ఏమి మాట్లాడుతున్నారో తెసులుకోవాలని మీ ఇంట్లోవారే పరిశోధిస్తారు. ఎవరిని నమ్మాలో! ఎవరిని నమ్మకూడదో! తేల్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. చాలామంది దృష్టి మీ సంపాదన మీదే ఉంటుంది. వివాదాలకు ఆర్థికపరమైన విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. విదేశాలలో చదువుకోవడానికి అవకాశాలు కలిసి వస్తాయి. దివారాత్రులు శ్రమించి మంచి ఉద్యోగం సంపాదిస్తారు. అయితే కార్యాలయాల్లో కుళ్ళు రాజకీయాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి. అవివాహితులైన వారికి ఆకస్మికంగా వివాహం కుదురుతుంది. శుభకార్యాలకు సంబంధించిన బరువు బాధ్యతలను దించుకుంటారు. రాజకీయపరమైన పదవులు లభిస్తాయి. అనేక మందికి సలహాలు ఇచ్చి మేధావిగా, మంచి స్నేహితురాలిగా పేరు తెచ్చుకున్న మీరు సొంత విషయాల్లో నిర్ణయాలు తీసుకోవడానికి కంగారుపడతారు. జీవితంలో మొట్టమొదటి సారిగా ఓ వ్యక్తి చేతిలో మోసపోవడం జరుగుతుంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో మంచి పేరు లభిస్తుంది. క్రీడా సాంస్కృతిక కళారంగాల్లో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. ఇతరుల ఈర్ష్యా ద్వేషాలను లెక్క చేయకపోవడమే మీ గొప్పతనం. సహోదర, సహోదరీ వర్గానికి రహస్యంగా ఆర్థిక సహాయం అందిస్తారు. కార్యాలయంలో మీరు పని చేసే విధానం నలుగురికి ఆదర్శం అవుతుంది. చిన్ననాటి స్నేహితులకు సహాయం చేయక పోయామన్న బాధ కలుగుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరము సంతృప్తికరంగా ఉంటుంది. ఆర్థిక పురోగతి బాగుంటుంది.గృహ నిర్మాణ పనులు సాఫల్యం అవుతాయి. ప్రతి శుక్రవారం ఆరావళి కుంకుమతో శ్రీమహాలక్ష్మీదేవి పూజ చేయడం, నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయడం చెప్పదగిన సూచన.

www.mulugu.com

H.NO. 8-2-608/27, Mastan Mansion Road no. 10 Banjarahills
Ph: 9014126121, 040-65891748

Copyright © 2012 mulugu.com All Rights Reserved